LV Prasad Eye Institute
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జూలై 2020



మా రోగుల భద్రత మా ప్రాధాన్యత మాత్రమే కాదు, అది రోగి సంరక్షణలో రాణించాలనేది మా నిబద్ధత.
ఎల్విపిఇఐలో 'రోగి ముందు'. ఎప్పుడూ!

ఎల్విపిఇఐ కనెక్ట్ కేర్ తో, ఇప్పుడు మా రోగులు వారి ఇంటి భద్రతనుంచి మా డాక్టర్లతో ఫాలో-అప్ సంరక్షణతోసహా ఆన్‌లైన్ టెలీకన్సల్టేషన్ పొందవచ్చు. ఇది చాలా సులభం, త్వరితం మరియు సౌకర్యవంతమైనది.

మీ టెలీకన్సల్టేషన్ అపాయింట్‌మెంట్ తీసుకోండి: ask.lvpei.org

| హైదరాబాద్ | భుబనేశ్వర్ | విశాఖపట్నం | విజయవాడ |
|---|---|---|---|
| 040-68102020 | 0674-2653248 | 9346132020 | 0866-6712020 |

## పురస్కారాలు మరియు గౌరవాలు



డా దీపక్ కుమార్ బగ్గా: 'ఐడెంటిఫికేషన్ ఆఫ్ కాంటెక్స్ ట్యువల్ ఫాక్టర్స్ అండ్ పార్టిసిపేషన్ ఆఫ్ చిల్డ్రన్ విత్ లో విజన్ ఆర్ బ్లైండ్‌నెస్' అంశానికి సిడ్నీలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎస్‌డబల్యూ) పీహెచ్‌డి ప్రదానం చేసింది.



డా శ్రీకాంత్ భరద్వాజ్: డబల్యూహెచ్‌వో డెవలప్మెంట్ గ్రూప్ ఫర్ రిఫ్రాక్టివ్ ఎర్రర్స్‌లో చేరడానికి నియమితులయ్యారు. బృందం ప్రధాన ఉద్దేశ్యం వక్రీకరణ దోషాల ప్యాకేజీలో చేర్చబడటానికి నేత్ర సంరక్షణా జోక్యాలను ఆమోదించడం మరియు వారి కేటాయింపుకు అవసరమైన వనరులను సమీక్షించడం.



డా ప్రశాంత్ గార్గ్: 'ఐ & కాంటాక్ట్ లెన్స్' - పూర్వం కాంటాక్ట్ లెన్స్ అసోసియేషన్ ఆఫ్ ఆప్థల్మాలజిస్ట్స్ (సిఎల్ఏవో) అని పిలువబడిన ఐ అండ్ కాంటాక్ట్ లెన్స్ అసోసియేషన్ (ఈసిఎల్ఏ) అధికారిక పత్రిక సంపాదకవర్గానికి నియమించబడ్డారు.

## మా రోగులనుంచి కొన్ని గొప్ప అభిప్రాయాలను స్వీకరించడం ఎంతో ఉత్సాహకరంగా ఉంటుంది



"విశాఖపట్నం ఎల్విపిఇఐలో మా బాబు మెల్లకన్నుకు సురక్షితం మరియు విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. అవసరమైన అన్ని భద్రతా నిబంధనలను శ్రద్ధగా అనుసరించారు. డా వీరేందర్ సచ్దేవాగారికి మా ధన్యవాదాలు. ఆయనవలన మా బాబు ఇప్పుడు బాగా చూడగలుగుతున్నాడు, అందంగా కనబడుతున్నాడు."

శ్రీమతి కె మహాలక్ష్మి
విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

"కోవిడ్ వంటి పరిస్థితులలో ప్రసవ తేదీకన్నా ముందే పుట్టిన నవజాత శిశువులకు ఎక్కువ హాని కలుగుతుందని అర్థం చేసుకున్నందుకు మరియు మాకు బేషరతుగా మీ సేవలను ఇస్తున్నందుకు ధన్యవాదాలు. మీ బృందానికి మంచి ఆరోగ్యం మరియు సౌభాగ్యం కలగాలని, మరియు పేదవారికి సేవలను కొనసాగించడానికి శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాను."

డా అజయ్ రెడ్డి పి, కన్సల్టెంట్ రేడియాలజిస్ట్
నిర్మల్ జిల్లా, తెలంగాణా

దంపతులకు జూన్ 6వ తేదీన కవల పిల్లలు పుట్టారు. వారు తమ శిశువులకు నిర్మల్ జిల్లాలోని ముధోల్ లో ఉన్న ఎల్విపిఇఐ గ్రామీణ ద్వితీయశ్రేణి కేంద్రం భోస్లే గోపాలరావు పాటిల్ ఐ సెంటర్లో ఆర్వోపి (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ - సరైన సమయంలో గుర్తించి, చికిత్స చేయకపోతే అపరిణత శిశువులలో శాశ్వత దృష్టి నష్టానికి దారితీసే ఒక కంటి స్థితి) పరీక్ష చేయించాలని అనుకున్నారు. ఇన్ఫెక్షన్ ప్రమాదం మరియు కవలల సున్నితమైన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని ఆప్థల్మాలజిస్టులు శిశువులకు ఆర్వోపీ పరీక్ష చేయడానికి వారి ఇంటికి వెళ్ళారు. వ్యక్తిగత భద్రతా పరికరాలను ఉపయోగించడంతో సహా అత్యంత భద్రతను నిర్ధారించడానికి అవసరమైన అన్ని నిబంధనలనూ అనుసరించారు. పిల్లలలో ఆర్వోపీ లక్షణాలేవీ లేకపోవడం ఆందోళన చెందుతున్న తల్లితండ్రులకే కాకుండా డాక్టర్లకుకూడా ఒక ఉపశమనం.

## శిక్షణ - డిజిటల్ మార్గంలో..

అంకితభావంతో కృషిచేసిన స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ బృందం మరియు ఫాకల్టీల సౌజన్యంతో మార్చి 2020 నుంచి ఆప్థల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, ఫెల్లోలు, రెసిడెంట్లు మొదలైన నేత్ర సంరక్షణా నిపుణులకు 33కు పైగా వెబినార్లు నిర్వహించబడ్డాయి. వారినుంచి పొందిన అభిప్రాయాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ఈ ప్రయత్నాలు తదుపరి 1000 ఆన్‌లైన్ శిక్షణా విడియోల తయారీగా రూపుచెందాయి. ఎల్విపిఇఐ అన్ని స్థాయిలలోని ఉద్యోగుల అంతర్గత నైపుణ్యాల నిర్మాణంలో ప్రతి నెలా 600కు పైగా నాణ్యతతో కూడిన ప్రత్యేక గంటలు వెచ్చించబడ్డాయి.

## నూతన దృష్టి కేంద్రాలు




తెలంగాణా రంగారెడ్డి జిల్లా బాలానగర్ లో జూన్ 22వ తేదీన 185వ దృష్టి కేంద్రం ప్రారంభించబడింది. ఇది స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ మద్దతునిస్తున్న మూడవ భవిష్యత్ దృష్టి కేంద్రం.

ఒడిషా రాయగడ జిల్లా కళ్యాణ్ సింగ్పూర్ లోని సికార్పై గ్రామంలో జూన్ 27వ తేదీన 186వ దృష్టి కేంద్రం ప్రారంభించబడింది. ఇది మిషన్ ఫర్ విజన్ మరియు వెన్ గివింగ్ ఫౌండేషన్ మద్దతునిస్తున్న 4వ దృష్టి కేంద్రం.

## వార్షికోత్సవాలు

ఎల్విపిఇఐ తన 33వ వార్షికోత్సవాన్ని జూన్ 1వ తేదీన జరుపుకున్నది. ఈ రోజును జరుపుకోవడానికి వ్యవస్థలోని బృందాలన్నీ ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంపై కనెక్ట్ అయ్యారు. జూన్ 4వ తేదీన ఎల్విపిఇఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ తన 28వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నది.

## మా దాతలకు ధన్యవాదాలు

వ్యవస్థలోని మా దృష్టి కేంద్రాలలోని విజన్ టెక్నీషియన్లకొరకు పిపిఈ కిట్లకు మద్దతుగా గ్లాండ్-ఫోసన్ ఫౌండేషన్ (గ్లాండ్ ఫార్మా సంస్థాగత సామాజిక బాధ్యతా విభాగం) ఇచ్చిన ఉదారమైన విరాళాన్ని మేము కృతజ్ఞతాపూర్వకంగా స్వీకరిస్తున్నాము. ఇది మేము మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక భద్రతా చర్యలతో ఉచిత నేత్ర సంరక్షణా సేవలను అందించడం కొనసాగించడంలో మాకు సహాయపడుతుంది.

## విరాళం ఇవ్వండి



అన్ని భద్రతా చర్యలను తీసుకుంటూ మా సేవలలో 50% పేదవారికి ఉచితంగా అందించడాన్ని మేము కొనసాగిస్తున్నాము. మీ మద్దతుతో, మేము మరింత చేయగలము. విరాళానికి ఏ మొత్తంకూడా తక్కువకాదు.

మా వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో విరాళం ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి